

శ్రీ షిర్డీ సాయిబాబా


ఆచార్య శ్రీ ఎక్కిరాల భరద్వాజ మాస్టర్


శ్రీ సుబ్బరామయ్య గారు


శ్రీ వెంకయ్యస్వామి


శ్రీ దర్గాస్వామి

# శ్రమతో సేవ – సేవతో కైవల్యం

మాస పత్రిక

**నేపథ్యం: సాధన - ధర్మాచరణ**

**వ్యవస్థాపకులు** : శ్రీ సాయి మాస్టర్ సేవా ట్రస్ట్

**ఎడిటర్** : గొర్తి సాయి సుబ్రహ్మణ్యం

**సంపుటి** : 01 **సంచిక**: 03 05October 2017

శ్రీ సుబ్బరామయ్య సార్ జీవిత విధానం ద్వారా బోధించిన “శ్రమతో సేవ – సేవతో కైవల్యం” ను అనుసరించి మా జన్మలు ధన్యము గావించుటకు ఈ మాసపత్రికను ప్రారంభిస్తున్నాము. శ్రీ సుబ్బరామయ్య సార్ మనకందించిన అనుభవాలను, సాంగత్య స్మృతులను, సార్ ఆచరించి వాచా బోధించిన అమూల్య విషయాలను స్మరించుకొనుటకు, మహాత్ములు బోధించిన సత్సంగ, సద్గ్రంధ పఠనలకు ప్రేరణగా ఈ మా చిన్న సేవ.

**శ్రీ సుబ్బరామయ్య మాస్టర్ ప్రవచనం**

http://saimastersevatrust.org/Speeches/WorkIsWorship.mp3

ఈ స్పీచ్ లో సార్ ధర్మాచరణ యొక్క ప్రాముఖ్యతను, అది సాధించే మార్గాన్ని, ఆ మార్గంలో వచ్చే ఆటంకాలను వానిని గుర్తించి అధిగమించి ఉత్తమ ధర్మాచరణ చేసే సౌలభ్యాన్ని తెలుపుతారు. ధర్మాచరణకు గురుసేవకు గల అనుబంధాన్నిదాన్ని, ధర్మాచారణను గురుసేవగా చేసి, గురుకృప పొందే సన్మార్గాన్ని వాడుక భాషలో హృదయానికి హత్తుకునేలా వివరణ చేసారు. సద్గురువుగా హెచ్చరిక చేసి వారి స్థాయి సూచన ప్రాయంగా తెలుపుతూ వారిమాట వినేవారికి అద్భుతమైన (ఛిద్యతే హృదయ గ్రంధి అనే) ఆశీస్సులు ప్రసాదిస్తారు.

ఏక ఏవ పరోబంధు: విషమే సముపస్థితే – గురుస్సకల ధర్మాత్మా తస్మై శ్రీ గురవే నమః

## సాధన - ధర్మాచరణ

ధర్మము ప్రధాన పురుషార్ధమని శ్రీ భరద్వాజ మాస్టారు “సాయి ప్రబోధామృతము” లో ఎంతో విపులముగా, ఎన్నో కోణాలలో అత్యద్భుతముగా విశదపరుస్తారు. పురుషార్ధము అంటే వ్యక్తి, మనిషి సాధించవలసినది అని వివరణ. అయితే ప్రధానమైనది అని చెప్పడంలో అతి ముఖ్యమైనది, మొదట సాధించవలసినది అని కూడా అర్ధం. ధర్మమే మిగిలిన పురుషార్ధాలకు (మనిషి అయి వుండవలసిన, సాధించవలసిన వానికి) పునాది, ఆలంబన, Base అని, అదిలేనిదే, అది లోపించిన, పనులు, సాధనలు ఏవయినా పునాధి లేని భవనములా కులిపోతాయని మాస్టారు తెలుపుతారు. ధర్మమంటే “ఇతరులు తనకు ఏమి చేయలనుకుంటామో అది ఇతరులకు చేయడమనీ, ఇతరులు తనకు ఏమి చేయకూడదు అనుకుంటామో అది ఇతరులకు చేయకుండటం అని” మాస్టారు చెబుతారు. ఈ ధర్మాచరణకు తనలో ఇతరులలో (అందరిలో, అంతటా) ఒకే దేవమే ఉన్నారన్న విశ్వాసమే మూలస్తంభం, “భగవంతునిపై విశ్వాసమే” మూలమని చెబుతారు.

శ్రీ సుబ్బరామయ్య సర్ ఇవి ఎంతగా సాధించారో, ఎంతగా నరనరాల్లో ధర్మాన్ని నిలుపుకొని ప్రతిబింబించారో కొన్ని ఉదాహరణలు చూద్దాము.

1. సార్ చిన్నప్పుడు 8-10 సం వయసులోనే “మందిరాలలో దీపారాధన చేయకుండా బీడు పెడితే ఊరుకు అరిష్టమని” వారి టీచర్ చెప్పిన మాటకు స్పందించి నూనె, బియ్యం మొదలుగునవి సమీకరించి వారం వారం పూజ భజన నైవేద్యం చేయటం శ్రీ సార్ కున్న అన్ని జీవుల మేలుకు స్పందించే సంస్కారాన్ని, భగవంతుని పై విశ్వాసాన్ని తెలుపుతాయి. ఇవే ధర్మాచరణకు పునాదులని శ్రీ మాస్టారి పై వివరణ.
2. ఇంచుమించు ఇదే వయసులో సార్ ఇంటికి దగ్గరలో ఒక పెద్దావిడ వొళ్ళంతా జిలతో భాదపడుతూ రాత్రిం పగళ్ళు భాధతో అరుస్తుంటే సార్ వెంటనే స్పందించి ఎంతో సమయస్ఫూర్తితో హాస్పిటల్ కు 10 కి . మీ. ఎవరిపై ఆధారపడకుండా తీసుకు వెళ్ళి ఆవిడ భాదను తీర్చారు. “ఇతరులు నీకేమి చేయాలనుకుంటావో అది ఇతరులకు చేయి” అనే ధర్మాచరణ మూల సూత్రాన్ని ఎంతగా జీర్ణించుకున్నారో, అది జన్మ సంస్కారంగా మారిందో తెలుపుతుంది ఈ సంఘటన.
3. ఇలాంటి సందర్భాలు, సన్నివేశాలు సార్ జీవితంలో ఎన్నో. యుద్ధ సైనికులు గాయ పడ్డప్పుడు సహాయ నిధి కోసం శ్రమించడం, దగ్గరలో ఇల్లు అంటుకుంటే ఎవరూ సహాయం చేయక చూస్తుంటే చిన్న పిల్ల వాడే అయినా గోడ ఎక్కి నీళ్ళు పోసి ఆర్పడం, ప్రాక్టికల్ ఎగ్జామ్స్ కి టైం అయి పోతున్నా లెక్కించక ఒకావిడ కాలులో ముల్లు దిగి రక్తం వస్తుంటే ఫోర్సెప్స్ తో బైటకు తీసి వారి ప్రమాదం భాధ తొలగించటం వరకూ ఎన్నో సన్నివేశాలలో ఇతరుల భాధలకు స్పందించడం వారికి ఎన్నో జన్మలుగా ఆర్జించిన ధర్మ సంస్కారం.

4. ధర్మంలో భాగంగా అన్యాయం జరుగుతుంటే చూస్తూ ఊరుకునే వారు అధర్మంలో చేతులు కలిపినట్లే అని కొద్ది వాక్య / కార్య ప్రతిఘటన ఐనా చూపాలని శ్రీ మాస్టర్ చెప్పినదానికి ప్రతిబింబంగా సార్ చిన్నతనంలో ఒక వ్యక్తి కూరలమ్ముకునే వాని బండిని గుద్ది అతనికి నష్టం కలిగించి పై గా అతనినే తిడుతుంటే సార్ దారినపోతూ చూచి ధర్మం వైపు నిలిచి బండివానికి డబ్బులిప్పించారు. అలాగే కొద్దిగా పెద్దవయసు వచ్చాక ఒకసారి వారింటి దగ్గరలో ఒక భర్త భార్యను రోడ్డుమీద, బట్టలు ఆమె వంటిపై నిలవనంతగా లాగి కొడుతుండగా అచ్చట అందరూ చోద్యం చూస్తుంటే సార్ సమయస్ఫూర్తి, ధైర్యంతో ప్రతిఘటించి ఆ అబలను కాపాడారు. అధర్మానికి స్పందించే ఈ గుణమే సార్ ఇల్లు తగాదాలో అధర్మం జరిగినప్పుడు మరింతగా భగవంతునితో విన్నవించుకునేలా, ఆయన పై ఆధార పడేలా చేసింది.

ఈ సన్నివేశాలన్నింటిలో సార్ మానవత్వ పరాకాష్ట కనిపిస్తుంది. మానవత్వమే ధర్మానికి పునాది అని "సాయి లీలామృతం : సాయి ఉపదేశాలు " లో మాస్టారు, "అవధూతలీల: ధర్మాచరణ, దివ్యభోధ" లో సార్ వివరిస్తారు.

తరువాతి కాలంలో కుడా సార్ ను, స్వామిని ఆశ్రయించినవారి ఎందరో విషయాలలో సార్ ఆచరణ మానవత్వ పరాకాష్టగా చూడవచ్చు. సాయి విషయంలో అనారోగ్యం, మానసిక అందోళనలు వచ్చినప్పుడు కానీ, శివరత్నం, నగేష్ చదువు, ఉద్యోగ విషయాలలో కాని, మరింక ఎన్నో సన్నివేశాలలో సార్ స్పందించిన విధం, ఎందరో ఆర్తులను మధర్ థెరిసా ఆశ్రమానికి తరుణించిన పైనం కానీ శ్రీ సార్ ఎంతగా అన్ని జీవులలో వున్న భాదకు, తన భాధగా స్పందిస్తారో ధర్మాచరణకు ప్రత్యక్ష ఆదర్శంగా నిలిచారో చూడవచ్చు. మాస్టారు "సరి అయిన మానవత్వం అలవారచుకున్నాకనే ఆధ్యాత్మిక జీవనం అలవడుతుంది" అని సాయిలీలామృతం లో చెబుతారు. మాస్టారు ధర్మాచరణ గూర్చి సాయిప్రభోధామృతం లో విశదీకరిస్తూ బాబా వాక్యం "నాలో నీవు వున్నావు నీలో నేనున్నాను" అన్న అనుభవమే ధర్మాచరణకు పరాకాష్ట అని చెబుతారు. ఈ గుర్తింపు, అవగాహనా లేకుంటే ధర్మాచరణ అసాధ్యమని నిలవదని బలవంతంగానో సమాజ భయంతోనో ఆపాదించినా విప్లవంలా బద్దలవుతుందనీ తెలుపుతారు. మనలో వున్న దైవమే అన్నింటిలో ఉన్నదన్న భగవత్తత్వ అవగాహన, మానవత్వం తో చేసే ధర్మాచరణ వలన క్రమంగా రావలసిందేనని, అది రాకుంటే ఇంద్రియ నిగ్రహము, మనో నిగ్రహము కూడా సాధ్యం కాదనీ అసలు అది సాధించే ఉత్తమ మార్గమే ధర్మమనే వెలుగు అనీ సార్ లెటర్ల లో, సూచనలలో, సత్సంగాలలో చూడవచ్చు. (అలా సాధించని ఇంద్రియ మనో నిగ్రహాలు ఎలా బ్రద్దలవుతాయో మన జీవితాలలో గమనించవచ్చు!). అది మిధ్యాచారమని ధర్మాన్నీ దాని ఆధారమైన దైవాన్ని ప్రధానంగా గుర్తించి ఆచరించకుంటే జీవితంలో జరిగే మిగిలిన ప్రయత్నాలు ఉద్యోగ సముపార్జన, ధనసంపాదన, వివాహం, కోరికలు తీర్చుకోవటం, పిల్లల సంస్కరణ మొదలుగునవన్నీ వైపరీత్య ఫలితాలను ఇస్తాయనీ శ్రీ సార్, శ్రీ మాస్టారు మరల మరల హెచరిస్తారు. దీనికి ఉదాహరణకు సార్ సత్సంగంలో వారితో పనిచేసిన ఇద్దరు హెడ్ మాస్టర్ ల ధర్మనిరతి స్కూల్లో పనితనం వివరిస్తూ, నాస్తికుడైనా ధర్మానికి కట్టుబడి వుండే టీచర్ కు, ధర్మాచరణ లేని టీచర్ కు తృప్తి లో, మరణంలోను గల వ్యత్యాసాన్ని వారి పై ఆధారపడినవారికి వారు పంచగలిగిన దాన్ని తెలియపరుస్తారు.

ధర్మాన్ని సరి అయిన అవగాహనతో గుర్తించి ఆచరిస్తే మనం నిర్వర్తించే భాధ్యతలతో సహా బరువుగా కాక ఎంతో సుఖవంత మవుతుందని, అది ప్రకృతి సహజం కాబట్టి మానవ వికాసం కల్గి భగవంతుని గుర్తించి, అనుభవించే మార్గంలో పయనించ వచ్చని శ్రీ మాస్టారు వివరిస్తారు. ఈ రకమైన మార్పు, భావం, అనుభవం శ్రీ సార్ జీవితంలో వుండటం మనలో ఎందరో చూడగలగటం ఆ అనంత కరుణామయుని కృపే.

అట్టి ధర్మాచరణ ఫలంగా తృప్తి, శాంతులు కలుగుతాయని కుడా సార్ జీవిత విధానము, జీవిత సన్నివేశాలు ప్రతిబింబిస్తున్నాయి. పశ్చాతాపాలు లేని మహాపాపలకు కుడా సద్గురుసేవే తరుణోపాయం అని ధర్మ శాస్త్రం చెబుతుందని శ్రీ మాస్టారు అంటారు. సరైన ధర్మాచరణ సద్గురుని చేరుస్తుందనీ, వారి సేవను, వారి ఆలంబనను ప్రసాదించి మరింత హృదయపూర్వకంగా, సహజంగా ధర్మాచారణను చెయ్యిస్తుంది అనటానికి శ్రీ సార్ జీవితమే ఉదాహరణ. ధర్మాచరణకు పరాకాష్టములయిన శిష్య ధర్మమూ, అకుంటిత నియమ పాలనా శ్రీ సార్ జీవిత పర్యంతం గమనించవచ్చు.

కేవలం భౌతిక స్థాయిలోనే అన్ని జీవులలో నున్న భగవంతునికి సేవ చేయటం కాక మానసిక సంస్కరణ, శిక్షణ ద్వారా ఎందరి చేతో ధర్మాచరణ చేయించడం, ఆపై దైవిక స్థాయిలో కూడా ధర్మాచరణ చేయటం, చేయించడం సార్ ను ఆశ్రయించిన ఎందరికో అనుభవము. ఇది వారి దివ్యత్వ పరాకాష్టను, సహజసిద్ధమైన స్థితిని, పూర్ణత్వాన్ని, అవతార కార్యాన్ని తెలుపుతుంది. ఉదాహరణకు సార్ శ్రీ స్వామి భక్తులందరికీ శ్రీ సాయి మాస్టర్ నిలయంలో ఉచిత ఆవాసం కల్పించడం మనకందరికీ తెలిసిందే. అయితే దానిని దుర్వినియోగం చేస్తున్న కొందరి వ్యక్తులను అవ్యక్తంగా, సార్ ధ్యానం మధ్యలో లేచి వచ్చి redhanded గా బయటకు పంపినవి సార్ దైవిక స్థాయి లో కూడా ధర్మాచరణ చేయటకు ఉదాహరణ అయితే, సాయిని ముందుగా హెచ్చరించి హాస్టల్ లో దొంగని పట్టించటం, శివ నియమపాలన లోపాన్ని సరైన సమయానికి హెచ్చరించి సరిదిద్దటం, ప్రసాద్ ఉద్యోగాన్ని దైవికంగా హెచ్చరించి కొనసాగింప చేయటం, నగేష్ ను IIM exam కు తెలియకుండా ప్రిపేర్ చేయటం (ప్రదక్షణలతో), వేణు సర్ ఉద్యోగనిర్వహణలో లోటుపాట్లు రాకముందే హెచ్చరించి సరిదిద్దటం దైవిక స్థాయిలో సార్ చేయించిన ధర్మాచరణకు కొన్ని మచ్చుతునకలు.

- సంపాదకులు

# సాయి సుబ్రహ్మణ్యంకు ధర్మం గురించి శ్రీ సుబ్బరామయ్యగారు వ్రాసిన ఉత్తరం

ఓం

గొలగమూడి
27-6-05

Dear Sai, ప్రతి మానవుడూ సుఖశాంతులతో తృప్తిగా జీవించాలని తలుస్తాడు. కాని అట్టి సుఖము, శాంతి, తృప్తి అనేవి మనమాచరించే ధర్మము వల్ల మాత్రమే లభిస్తాయని అన్ని శాస్త్రాలు ఘోషించినా, మహాత్ములందరూ ఎలుగెత్తి చాటినా అజ్ఞాన బద్ధుడైన మానవునకు అట్టి ఆచరణ దుస్సాధ్యమైంది. అట్టి ధర్మాచరణ మన నిత్య జీవితంలో సహజ సిద్ధమయ్యేందుకు మహనీయుల సాంగత్యమొక్కటే శరణ్యమని భగవద్గీతాది గ్రంథాలన్నీ చెప్పుతున్నాయి. వారి ప్రత్యక్ష సాన్నిధ్యము లభించనప్పుడు మహాత్ముల చరిత్ర పారాయణ కూడా మహాత్ముల ప్రత్యక్ష సాన్నిధ్యము లాగా సమానమని ఎందరో భక్తుల అనుభవాలు బుజువు చేస్తున్నాయి. మహనీయుల చరిత్ర పారాయణ ద్వారా అనేకమంది భక్తులలో కలిగిన హృదయ పరివర్తనే ఇందుకు నిదర్శనము. అట్టి ధర్మాచరణను గూర్చి శ్రీ స్వామి వారు ఏనాడూ ప్రత్యేకంగా ఉపన్యసించకున్నా శ్రీ స్వామి వారి నిత్య జీవిత సంఘటనల నుండి ఇట్టి ధర్మ బోధ వినగల్గిన వారికి అనుక్షణమూ వినిపిస్తూనే ఉంటుంది.

శ్రీ స్వామి వారి గురువు వారికొక పని అప్పగించి పోయియున్నారు. అదే ఇతరుల బాధలను తన తపశ్శక్తితో తొలగించడం. ఇతరులు అంటే మానవులే కాదు సర్వ జీవులందరి బాధలు తీర్చడం

अन्तर्देशीय पत्र कार्ड
INLAND LETTER CARD

250 भारत INDIA
ROCK-CUT RATHAS, MAHABALIPURAM

यहाँ काट कर खोलिए TO OPEN CUT HERE

To
Chi G. R. K. Sai Subrahmanyam
Q. No. 3/114
I. I. T. Campus
Madras at Chennai

(इस लाइन के नीचे न तो लिखें और न ही मुद्रित करें Do not write or print below this line) ______ पिन PIN 600036

CHENNAI

दूसरा मोड़ SECOND FOLD — भा.प्र.मु./ I.S.P. - 2003

इस पत्र के अन्दर कुछ न रखें NO ENCLOSURES ALLOWED
पते में पिन कोड लिखें WRITE PIN CODE IN ADDRESS
प्रेषक का नाम और पता :— SENDER'S NAME AND ADDRESS :—

[illegible]
[illegible]


पिन PIN 524321

जिन्दगी को ना करें मजबूर
गुटका, बीड़ी और तम्बाकू से रहें दूर
जिन्दगी चुनो, तम्बाकू नहीं

पहला मोड़ FIRST FOLD

ఆ కృషి గాని నిమిత్తమై మన శరీరాన్ని మార్చు
కొని ఉండాలి. మన గురువు మన
కొరకు చెప్పి పని పెట్టారు. ఆ పని గాని నిమిత్త
మై మనం (శ్రమం, దాన్ని) మార్చి పోవాలి.
ఆ పని తప్ప ఇతరమైన పనులు ఉండ కూడ
దు. ఒక రోజు నాకు ముందర రేపు
[illegible]
[illegible]
[illegible]

## సాయి సుబ్రహ్మణ్యంకు ధర్మం గురించి శ్రీ సుబ్బరామయ్యగారు వ్రాసిన ఉత్తరం



గొలగమూడి
27-06-05.

Dear Sai,
ప్రతి మానవుడు సుఖశాంతులతో తృప్తి గా జీవించాలని తలుస్తాడు. కాని అట్టి సుఖము, శాంతి, తృప్తి అనునవి మనం ఆచరించే ధర్మము వలన మాత్రమే లభిస్తాయని ఎన్ని శాస్త్రాలు ఘోషించినా, మహాత్ములు అందరూ ఎలిగెత్తిచాటినా ఆశాబద్ధుడైన మానవునకు అట్టి ఆచరణ దుసాధ్యం అయ్యింది. అట్టి ధర్మాచరణ మన నిత్య జీవితంలో సహజ సిద్ధమయ్యేందుకు మహనీయుల సాంగత్యం ఒక్కటే శరణ్యమని భగవద్గీతాది గ్రంధాలన్నీ చెబుతున్నాయి. వారి ప్రత్యక్ష సానిధ్యము లభించనప్పుడు మహాత్ముల చరిత్ర పారాయణ కూడా మహాత్ముల ప్రత్యక్ష సానిధ్యంతో సమానమని ఎందరో భక్తుల అనుభవాలు ఋజువు చేస్తున్నాయి. మహనీయుల చరిత్ర పారాయణ ద్వారా అనేక మంది భక్తులలో కలిగిన హృదయ పరివర్తనే ఇందుకు నిదర్శనము. అట్టి ధర్మాచారణను గూర్చి శ్రీ స్వామీ వారు ఏనాడు పెద్దగా ఉపన్యసించకున్ననూ శ్రీ స్వామి వారి నిత్య జీవిత సంఘటనల నుండి ఇట్టి ధర్మభోధ వినగలిగిన వారికి అనుక్షణమూ వినిపిస్తూనే ఉంటుంది.

శ్రీ స్వామివారి గురువు వారికి ఒక్క పని ఒప్పగించి చేయమన్నారు. అదే ఇతరుల భాధలను తన తపోశక్తితో క్షాళన చేయడం. ఇతరులు అంటే మానవులే కాదు సర్వ జీవుల యొక్క భాదలు తీర్చడం. ఆ కృషిలో నిమగ్నమై తన శరీరాన్ని మరచిపోయి పని చేసారు. మన గురువు మనకొక చిన్న పని పెట్టారు. ఆ పనిలో నిమగ్నమై మనం ప్రపంచాన్నే మరచిపోవాలి. ఆ పని తప్ప ఇతర యోచనలే ఉండకూడదు. ఒక రోజు నాకు మందిరం కట్టగా మిగిలిపోయిన రాతి ముక్కలను కంకర కొట్టించమన్నారు. ఆ విషయం రేపటి లెటర్ లో వ్రాస్తాను.

శ్రీ స్వామి వారి ఆశ్సిస్సులతో
పె. సు.

## ఒక భక్తుడికి ధర్మం గురించి శ్రీ సుబ్బరామయ్యగారు వ్రాసిన ఉత్తరం

గొలగమూడి
07-11-2001

Dear Sir,

కాలన్ని బట్టి ధర్మాలు మారుతాయి. ఆ రోజులలో బ్రహ్మవారి ధర్మాలు అలా ఉండేవి. ఈ రోజులలో అందరూ అలా నడుచుకోవడం కుదరదు. గురువుచెంత వేదాధ్యయనం చేయడం సమావర్త హోమం చేయడం ఈ రోజులలో అందరికీ సాధ్యం కాదు. కానీ ప్రతివారు ధర్మబద్ధంగా నడుచుకోవడం అనే ధర్మం ఆదరణపూర్వకంగా ఆచరించినట్లయితే వారి జీవితాలు ఎంతో ఆనందంగా ఉంటాయి.

మన ఆలోచనలు, పనులు, మాటలు అనుక్షణం భగవంతుడు సాక్షీభూతుడుగా రికార్డ్ చేస్తున్నాడనే సత్యాన్ని సంపూర్ణంగా నమ్మి నడుచుకోవాలి. ఆ అమ్మాయి విషయంలో నీవు తప్పుగా భావన చేసి ఉంటే ఆ తప్పును క్షమించమని బాబాను ప్రార్థించు. నీవు చేసిన తప్పుకు ప్రాయశ్చిత్తంగా వరుసగా రెండుపూటలు భోజనం చేయకుండా ప్రార్థనలో ఉండు. ఆ కరుణామయుడు క్షమిస్తాడు. ఆమెకు నిజంగా వివాహ మయిందని ఈ పాటికి తెలిసిపోయి ఉంటుంది కదా? ఆనంద మయమైన జీవితం కావాలని కోరుకోవడంతో సరిపోదు. మానసికంగాను క్రియారూపంలోను, వాచకరూపంలోనూ ధర్మ బద్ధంగా అనుక్షణం జీవించడం అలవాటు చేసుకోవాలి. ఆమె మన చెల్లెలే అయివుంటే మరొకరు నీలాగ ప్రవర్తిస్తే నీకెలా ఉంటుందో ఆలోచించు. గనుక మరలా అలాంటి పొరపాటు చేయనని బాబాకు చెప్పుకో. మరొకసారి పొరపాటు పడకుండా నడుచుకో. ధర్మమే జగతికి మూలం. ధర్మమే భగవంతుడు.

నమస్తే
పెసల సుబ్బరామయ్య

శ్రీ సుబ్బరామయ్యగారి సాన్నిధ్యం దాదాపు 4 దశాబ్దాలు పాటు పొందిన గొర్రె వేణుగోపాల్ గారు తనని చిన్ననాటి నుండి ఎలా ధర్మ మార్గంలో నడిపారో పంచుకుంటున్నారు.



మాది తలుపూరు. మా నాన్నగారి పేరు శ్రీ గొర్రె సుబ్బరామయ్య గారు. మాది ఒక బీదకుటుంబం. ఒక చిన్న అంగడి ఉండేది. నేను చిన్నప్పటి నుండి బాగా ఉత్సాహంగా చదివేవాడిని. నా నోటు పుస్తకాలు వేరొకరికి ఇవ్వటానికి ఇష్టం ఉండేది కాదు. ఎవరైనా నా నోట్ బుక్ తీసుకుంటే ఎంతో కోపపడేవాడిని. అంతేగాక అలా ఇస్తే ప్రక్కవారికి మార్కులు ఎక్కువస్తాయని ఎంతో స్వార్ధంతో ఎవరికీ ఏమీ ఇచ్చేవాడిని కాను. ఇన్ని దుర్గుణాలు ఉన్నా నా ప్రమేయము లేకుండా నన్ను ఉద్దరించటానికి పరమాత్మే శ్రీ సుబ్బరామయ్య గారి (ఇకపై నేను ప్రేమగా పిలుచుకునే పేరుతొ "సార్" అని ప్రస్తావిస్తాను) రూపంలో నా 8 వ తరగతిలో వచ్చారు.

నేను 8 వ తరగతిలో ఉన్నప్పుడు శ్రీ సార్ సైన్సు టీచర్ గా వచ్చారు. నేను బాగా చదవటం గమనించిన శ్రీ సార్ నాకు శ్రీ సాయిలీలామృతం గ్రంధాన్ని ఇచ్చి, పారాయణ చేయటానికి ఏ నియమాలు లేవని చెప్పారు. పైగా తమ సైన్సు పీరియడ్ లలో ల్యాబ్ లోకెళ్ళి చదువుకోమనేవారు. సాయి లీలామృతం పారాయణం నా జీవితంలో ఎన్నో మార్పులు తెచ్చింది. అందులో ముఖ్యమైనవి.

- సత్యమునే పలకాలి అని శ్రీ సాయినాథుడు నూనెకి బదులు నీటితో దీపాలు వెలిగించి మార్వాడి వర్తకులకు కనువిప్పు కలిగించటం
- అసూయ వల్ల ఏమి ఉపయోగం లేదని తెలియటం
- వంతులు, కీచులాటలు మానితే దేవుడు కాపాడతాడని దృడ పడింది
- ఎవరిని ద్వేషించకూడదని, ఋణనుబంధాన్ని బట్టి అన్నీ జరుగుతాయని బలంగా నాటుకుంది

అంతకుముందు దాకా ఉన్న నా దురభిప్రాయాలన్నీ సాయి లీలామృతం పారాయణతో తుడుచుకు పెట్టుకు పోయాయి. ఇది నాకు శ్రీ సద్గురు (సార్) కృప వల్లననే జరిగిందని నా విశ్వాసం.

10వ తరగతి పాసైన తర్వాత మాకు ఉన్న ఆర్ధిక పరిస్తితుల వల్ల మా నాన్నగారు చదివినది చాలు, అంగడి చూసుకో మని చెప్పారు. ఈ విషయం తెలిసిన శ్రీ సార్ నా ప్రమేయం లేకనే నెల్లూరు, గూడూర్ పాలిటెక్నిక్ కాలేజీల అప్లికేషన్స్ తీసుకొచ్చి అప్లై చేయించారు. రెండు కాలేజీ లలో సీటు వస్తే మా నాన్నగారి అనుమతి తీసుకోమని, ఆయన ఏమి చెపితే అది చేయమని చెప్పారు. మా నాన్నగారు 'మీరింత చెపుతుంటే ఎంత కష్టమైన చదివిస్తాను, కాలేజీ లో చేర్పించమన్నారు'. శ్రీ సార్ తన తోటి టీచర్స్ సహాయం కూడా అడిగి ప్రతినెల కొంత డబ్బు ఇప్పించి గూడూర్ పాలిటెక్నిక్ కాలేజిలో చేర్పించారు. మొదటి సంవత్సరం ఇలానే జరిగింది. రెండవ సంవత్సరం నుండి మా హెడ్ ఆఫ్ ది డిపార్టుమెంటు ఆసరాతో ఏ ఇబ్బందులు లేకుండా నా జీవనం సాగింది. ఇలా సార్ నాకు చదివే అవకాశం ఇప్పిం చటమే మే కాక నాకప్పటికి తెలియకున్నా నాచే నా భవిష్యత్ ధర్మార్జనకు అంకురార్పణ చేసారు.

అంతేగాక ఈ మహాత్ముని సహాయం లో ఇంకో కుడా సౌలభ్యం కుడా కల్పించారు. అది నా జీవితంలో సద్గురు సేవకు కూడా అంకురార్పణ చేయటం. శ్రీ సుబ్బరామయ్యగారు తమ గురువుగారైన శ్రీ భరద్వాజ మాస్టర్ గారి దగ్గరకి నన్ను తరచు తీసుకు వెళ్ళి, అక్కడ సేవ చేయించడం. ఆ ఇద్దరి మహనీయుల సాన్నిధ్య ప్రభావం వలన నా జీవితం ధర్మ మార్గంలో నడిచింది. అట్టివి కొన్ని కార్య రూపంలో నడిపించిన సన్నివేశాలు మీతో పంచుకుంటాను.

**శ్రీ సుబ్బరామయ్యగారి సాన్నిధ్యం దాదాపు 4 దశాబ్దాలు పాటు పొందిన వేణుగోపాల్ గారు తనని చిన్ననాటి నుండి ఎలా ధర్మ మార్గంలో నడిపారో పంచుకుంటున్నారు.**

గుజరాత్ రాష్ట్రంలో న్యూక్లియర్ పవర్ కార్పొరేషన్ (NPC – కాకరపర అటామిక్ పవర్ స్టేషన్) లో ఉద్యోగం చేరాను. కాంట్రాక్టర్స్ కూలీలకు జీతం సరిగ్గా ఇవ్వట్లేదని తెలిసింది. వారికీ తగినంత కూలి ఇప్పించడంతో, ఈ విషయంలో కాంట్రాక్టర్స్ కి, నాకు బేదాభిప్రాయాలు వచ్చాయి. కాంట్రాక్టర్స్ కి కోపం వచ్చి చంపేస్తామని బెదిరిస్తే నన్ను ఏమి చేయ్యమంటారని శ్రీ సార్ కి లెటర్ వ్రాసాను. శ్రీ సార్ తమ గురువుగారైన శ్రీ భరద్వాజ మాస్టర్ గారికి విన్నవిస్తే, శ్రీ మాస్టర్ ఉత్తరము వ్రాసారు. దాని సందేశం:

1. ఓ విశ్వవ్యాపకుడైన పరమాత్మా! శుద్ధ కారుణ్యమూర్తి, జ్ఞానమూర్తి నన్ను దయతో మీదరికి లాక్కోనవలసినది. అన్నం, ఆహారం, పానీయాల రూపాలలో మీరే నాయందు ప్రవేశించి నాకు శాంతి, భక్తి, శ్రద్ధ, పట్టుదల, విజ్ఞానంలను ప్రసాదించవలసినది. మీరే నా శ్వాసలను సైతం నడుపుచున్నారని గుర్తుంచుకుందును గాక! ఓం సాయి – ఓం సాయి – ఓం సాయి
2. ధర్మబద్ధంగా జీవించేందుకు జీవనోపాధి ముఖ్యము. దానిని సంరంక్షించుకోవాలి. తప్పని పరిస్థితులలో అన్యాయర్జితం అయిన దానిని ఎట్టి పరిస్తితులలోను స్వంతానికి వాడుకోకుడదని, దానిని పెళ్లి కానీ ఆడపిల్లలకు ఇవటం వంటి సత్కార్యాలకు వినియోగించ వచ్చునని చెప్పారు.

శ్రీ భరద్వాజ మాస్టర్ పంపిన ఉత్తరం నాకు ఎంతో ధైర్యం కలిగించింది. నా శ్వాసలతో సహా నా జీవితాన్ని నిర్ణయించి నడిపేది ఒక్క భగవంతుడనే విశ్వాసం కలిగింది. నేను భయపడకపోవటం చూసి కాంట్రాక్టర్స్ కి ఏమి చేయాలో పాలుపోక చెన్నై లోని పై అధికారులకు ఫిర్యాదు చేసారు. ఎన్నడూ జూనియర్ ఇంజనీర్ మీద కంప్లైంట్ రానిది మొదటిసారి వచ్చిందని ఆ పై అధికారులు స్వయంగా వెళ్లి నేను చేసిన పనులను, అక్కడ కూలీవాళ్ళకు నా మీద వున్న అభిమానం చూసి నాకు పనిష్మెంట్ బదులు డబల్ ప్రమోషన్ ఇచ్చారు ! ఈ భగవంతుని లీల కు సంతోషించాను.

ఒకరోజు ఆఫీస్ లో తెల్ల కాగితాలు నా స్వంత పనికి ఉపయోగించుకోవాలనుకున్నాను. అ రోజే శ్రీ సుబ్బరామయ్యగారి నుండి లెటర్ వచ్చింది. దాంట్లో ద్రోహం, రాజద్రోహం (నమ్మక ద్రోహం) గురించి ప్రస్తావించటం వల్ల నేను ఆఫీస్ లో తెల్ల కాగితాలు ఉపయోగించకుండా చేసారు. సార్ ఏమరుపాటు లేకుండా నన్ను గమనిస్తూ నేను తప్పు చేయబోయే విషయం ముందుగానే తెలిసి, ఉత్తరం వ్రాసి నా ప్రవర్తనను సరిదిద్దారు.

NPCలో నేను సర్వీస్ maintenanceకి ఇన్-ఛార్జ్. దానిలో వర్కర్స్ సరిగ్గా పని చేసేవారు కాదు. ఈ విషయం శ్రీ సార్ కు విన్నవిస్తే దానికి ఒక చిట్కా చెప్పారు. దాని వలన వర్కర్స్ తో ఉన్న అన్ని ఇబ్బందులు తొలగిపోయాయి. పని సామర్థ్యము కూడా పెరిగింది. ఆ చిట్కా ఏమిటంటే

1. వర్కర్స్ ని ఎప్పుడైనా పని చేయమను కానీ కస్టమర్స్ కి ఏ మాత్రం ఇబ్బంది కలుగకూడదు. అనుకున్న సమయంలో చేసిన వారు కావలిసినప్పుడు లీవ్స్ తిసుకోమను.
2. అందరి వర్కర్స్ లో సేవాభావం ఉన్న ఇద్దరు ముగ్గురుని నీ దగ్గర 24గంటలు ఉంచుకుని ఎవరైనా కంప్లైంట్ ఇస్తే ఆ పని త్వరగా చేయించు. వారికి కావలసినప్పుడు లీవ్స్ ఇవ్వటమే కాకుండా ఇంక్రిమెంట్, ప్రమోషన్ లు వచ్చేటట్లు చూడమని చెప్పారు.

ఒకప్పుడు దుర్గుణాలు మనస్సులో మెదిలి చేదు (అధర్మ) మార్గంలో ఒక్క అడుగు వేయగానే, గొలగమూడికి రాగానే "**కళ్ళు పోతాయి**" అని ఒకే ఒక మాటతో నా నడవడిని సరిదిద్దిన మహనీయమూర్తి, సర్వజ్ఞుడు. ఈ సందేశం ద్వారా నేను ఎక్కడ ఉన్నా నేను ఏమి చేయుచున్నా అదంతా సర్వజ్ఞుడైన శ్రీ సార్ కి తెలుసునని చెప్పుటలో సందేహము లేదు.

ఇట్లాంటి అనుభవాలు ప్రసాదించిన కారణంగా, నన్ను ఎట్టి పరిస్తితులలోను ధర్మమనే వెలుతురు నుండి చీకటిలోనికి పోనివ్వకుండా, వెలుతురు లోనికి ప్రయాణించేందుకు నాకు నిరంతరం మార్గదర్శకులైన శ్రీ సార్ కు ఏమిచ్చి ఋణం తీర్చుకోగలను! నన్నే కాక నా కుటుంబ సభ్యులకు కుడా వారి సాంగత్యము, సన్నిధి ప్రసాదించి ఎన్నో అనుభవాలిచ్చి, వారిని కుడా చక్కటి మార్గం లో నడిపిస్తున్నారు. నేను సరైన మార్గాన్ని ప్రయాణించి అంతులేని తృప్తి, ఆనందం పొందటమే వారు శ్రీ సార్ కోరుకున్నది. సార్ నిర్దేశించిన మార్గమున పయనించి, అయన ఆజ్ఞలను పాటించి, శ్రమతో సేవ చేసేందుకు ప్రయత్నము చేయాలని గట్టిగా నిర్ణయించుకున్నాను. వారి మార్గాన ప్రయాణం చేసి, వారికీ సంతృప్తి కలిగేలా ఉంచమని శ్రీ సార్ కి మనస్పూర్తిగా ప్రార్థిస్తున్నాను.

నమస్కారములతో, వేణు

**గమనిక**

ఎవరైనా ఈ e-magazine లో తమ వ్యాసాలను, అనుభవాలను పంచుకోదలిచినవారు saimaster.sevatrust@gmail.com కు e-mail చేయగలరు

# మా ప్రచురణలు

గ్రంథములు కావలసిన వారు http://saimastersevatrust.org/ కి వెళ్లి “Downloads” సెక్షన్ లో కావలసిన గ్రంథాన్ని download చేసుకోగలరు

1 అవధూత లీల – (భగవాన్ శ్రీ వెంకయ్యస్వామి వారి జీవిత చరిత్ర) 40 రూ॥

2 అవధూత లీల (ఇంగ్లీషు) Avadhuta Leela in English 30 రూ॥

3 అవధూత లీల (తమిళం) Avadhuta Leela in Tamil 50 రూ॥

4 అవధూత బోధామృతం - శ్రీ స్వామివారి బోధలు 15 రూ॥

5 శ్రీ స్వామి సన్నిధి – శ్రీ స్వామి వారితో వారి సేవకుల అనుభవాలు 15 రూ॥

6 భగవాన్ శ్రీ వెంకయ్యస్వామి (ఇంగ్లీషు, చిన్నది) Bhagavan Sri Venkayya Swami(small)5 రూ॥

7 శ్రీ వెంకయ్యస్వామి (తమిళం, చిన్నది) Sri Venkayya Swami in Tamil (Small Book) 5 రూ॥

8 గురుస్తుతి 7 రూ॥

9 చూచి నేర్చుకో 8 రూ॥

10 శ్రీ మాష్టారుగారి బోధామృతం
(వారు తెలిపిన మాష్టారు(1,2భాగములు)-శ్రీ మాష్టారి మంచిమాట) 40 రూ॥

11 శ్రీ ధునివాలాదాదా చరిత్ర 15 రూ॥

12 శ్రీ శివనేశన్ స్వామీజీ దివ్యచరితము 12 రూ॥

13 శ్రీ బూర్లె రంగన్నబాబుగారి దివ్యచరితము 8 రూ॥

14 శ్రీమాధవదాసుగారి దివ్యచరిత్ర 4 రూ॥

15 శ్రీ పూండి స్వామి వారి దివ్యచరిత్ర 15 రూ॥

16 శ్రీ యుక్త దర్గాస్వామి వారి దివ్యచరిత్ర 5 రూ॥

17 శ్రీ సరోపా గారి జీవిత చరిత్ర 2 రూ॥

18 వార్తాలాపము 150 రూ॥

19 దైవం మానుష రూపేణ (దర్గాస్వామి చరిత్ర) 30 రూ॥

20 శ్రీ శాంతల్లిబాబా గారి దివ్యలీలలు 7 రూ॥

21 శ్రీ వెంకయ్యస్వామి ఆరతులు 5 రూ॥

22. శ్రీ శ్రీ శ్రీ వల్ల మస్తాన్‌బాబా గారి దివ్యలీలలు 4 రూ॥

## 1 రూపాయి పుస్తకములు

1. శ్రీ వెంకయ్యస్వామి పూజ
2. శ్రీ స్వామివారి భజన పాటలు
3. నమ్మలేని నిప్పు సత్యాలు
4. సమర్పణవారికి సొమ్ము - సమర్పణంటే దయమ్మ
5. స్మృతిమాత్ర ప్రసన్నాయ నమః
6. స్మృతి రహిత ప్రసన్నాయ నమః
7. సర్వ సమర్థుడు
8. వెన్నెలపూలు – శ్రీ వెంకయ్యస్వామి దివ్యత్వం
9. దివ్యలీలలు
10. బోధ యజ్ఞాయనమః
11. ధర్మమూర్తి
12. పిలిచిన పలికే దైవం
13. శ్రీ స్వామికృప
14. సాధనబోధ
15. వాళ్ళు వుండేదాన్ని బట్టి కదయ్యా మనసుండేది
16. స్వామి అనుగ్రహము
17. మాష్టరుగారి సత్సంగము
18. అమృత వాక్కులు
19. మృత్యువుపై భువన విజయము
20. శ్రీ భరద్వాజగారితో భక్తుల అనుభవాలు
21. శుద్ధ చైతన్యమే ఆనైన పూజ్య
    శ్రీ భరద్వాజ మాష్టారు గారు
22. శ్రీ మాష్టరు చూపిన సాయి మార్గం
23. శ్రీ దర్గాస్వామి వారి చరిత్ర – 2వ భాగము
24. శివుని ఆజ్ఞ
25. శ్రీ సాయి అమ్మ
26. శ్రీ కృష్ణయ్య స్వామి దివ్య చరిత్ర